A1TV NEWS

నేటి
APTEL 2023/16425
# ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 177 ఆదివారం 28 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

### ఓడిపోతానని జగన్ కు అర్థమై పోయింది..

# అందుకే మాటల్లో తేడా..!

**-వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమిదే విజయం. - రాష్ట్రంలో వైసీపీ సినిమా అయిపోయింది.**

ఆంధ్ర ప్రగతి పీలేరు ఉరవకొండ జనవరి 27:

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ–జనసేన కూటమిదే విజయం అని పీలేరు సభలో చంద్రబాబు పేర్కొన్నారు. తాజాగా అన్నమయ్య జిల్లా పీలేరులో నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. జగన్ అధికార అహంభావాన్ని దించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు సిద్ధం అని చెప్పారు చంద్రబాబు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. రాష్ట్రంలో ఇసుక దొరకని పరిస్థితి నెలకొంది. ఎక్కడ చూసినా దొంగల రాజ్యమే. జగన్ ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదు అన్నారు.

సీఎం జగన్ చాలా తెలివైన వాడు.. ఒక రాజకీయ వ్యాపారి. ఏపీకి ఒక్క పరిశ్రమను కూడా జగన్ తీసుకురాలేదు. ప్రజాకోర్టులో వైసీపీని శిక్షించే సమయం వచ్చింది. నేను కూడా రాయలసీమ బిడ్డనే. నాలో ఉండేది సీమ రక్తమే. అందుకే ఈ ప్రాంతాన్ని రతనాల సీమ చేయడానికే సాగునీటి కోసం 12,500 కోట్లు ఖర్చు చేశానని తెలిపారు. జగన్ సీమ కోసం ఏం చేశారో చెప్పాలి. వచ్చే కురుక్షేత్ర యుద్ధానికి మేము సిద్ధమే. సామాజిక న్యాయం చేశాడా తమ్ముళ్లు చేశాడా.. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో.. జగన్ మోహన్ రెడ్డిలో సామాజిక న్యాయం అంత ఉంటుందని తెలిపారు.

ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు. శనివారం అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగిన రా కదలిరా బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ..వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఉరవకొండలో టీడీపీ జనసేన గాలి వీస్తోందని, ఈ సభకు వచ్చిన జనాన్ని చూస్తే జగన్‌కు నిద్రపట్టదన్నారు. ఉమ్మడి అనంతలోని 14 సెగ్మెంట్లలోనూ టీడీపీ జనసేన కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.



హ్యాపీగా దిగిపోతానని జగన్ అంటున్నారంటే.. ఓటమి ఖాయమని తెలిసే ఆయన మాటల్లో తేడా వచ్చిందన్నారు.

జగన్ పాలనలో నష్టపోని వ్యవస్థ ఒక్కటీ లేదని, రాష్ట్రానికి పట్టిన శని పోయేందుకు ఇంకా 74 రోజులే వుందని చంద్రబాబు దుయ్యబట్టారు. రాష్ట్రం ఒక్కసారిగా 30 ఏళ్లు వెనక్కిపోయిందని, అనంతపురం జిల్లాకు నీరు ఇస్తే బంగారం పండిస్తారని.. ఈ జిల్లాలో ప్రతి ఎకరానికి నీరు ఇవ్వాలనేది తన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో రూ.4500 కోట్లు ఖర్చుతో హంద్రీనీవా, కాలువల విస్తరణ పనులు చేశామని ఆయన గుర్తుచేశారు. గోదావరి నీళ్లను రాయలసీమకు తీసుకురావాలని అనుకున్నామని, 90 శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించామని చంద్రబాబు తెలిపారు.

యువతకు ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చేలా టీడీపీ చేస్తే.. జగన్ ప్రభుత్వం మాత్రం ఫిష్ మార్ట్, మద్యం దుకాణాల్లో ఉద్యోగాలు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి వుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చేవని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి తెలుగుజాతి నెంబర్ వన్ కావాలని, యువతకు ఏటా 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామని టీడీపీ అధినేత హామీ ఇచ్చారు.

# మళ్లీ జోగయ్య లేఖ..

### పొత్తు విఫల యోగమేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 27:



మరోసారి సీనియర్ నేత హరిరామ జోగయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేనకు ఇరవై అయిదు నుంచి ముప్పయి సీట్లు ఇస్తే విఫల ప్రయోగమేనని ఆయన అభిప్రాయపడ్డారు.టీడీపీ తక్కువ సీట్లను జనసేనకు ఇవ్వాలని చూస్తుందని అన్నారు. ఈ మేరకు ఆయన బహిరంగ లేఖను విడుదల చేశఆరు. జనసేన ఎదుగుదలకు టీడీపీ అడ్డంకి అని ఆయన అన్నారు. యాభై అసెంబ్లీ, ఆరు పార్లమెంటు స్థానాలను కేటాయించాలని ఆయన లేఖలో కోరారు. టీడీపీకి ఎక్కువ సీట్లు వచ్చేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.పొత్తు ధర్మానికి...పొత్తు ధర్మానికి టీడీపీ తూట్లు పొడుస్తుందని హరి రామ జోగయ్య అన్నారు. పవన్ కల్యాణ్ పెద్దమనసుతో సర్దుకు పోవడం దీనికి కారణమా? అని ఆయన లేఖలో ప్రశ్నించారు. టీడీపీ ఇలాంటి చర్యలు మానుకోవాలని ఆయన లేఖలో కోరారు. ఓట్లు బదిలీ కావాలంటే జనసేనకు అధిక సీట్లను కేటాయించడమే టీడీపీ ముందున్న లక్ష్యమని ఆయన లేఖలో వివరించారు. పొత్తు ధర్మాన్ని పాటించకుండా టీడీపీ ఏకపక్షంగా వ్యవహరిస్తే పార్టీ క్యాడర్ ఊరుకోబోదని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

# వైసీపీ నుండి రజిని విడుదల కాబోతుందా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 27:

వైసిపి మంత్రి విడదల రజనీ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. చిలకలూరిపేట ఎమ్మెల్యేగా, ఆరోగ్య శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న రజనీని ఇటీవల గుంటూరు పశ్చిమకు ఇన్‌ఛార్జ్‌ని చేసారు సీఎం జగన్ మోహన్ రెడ్డి నరసరావుపేట ఎంపీ స్థానానికి పోటీ చేస్తావా అని ఇటీవల జగన్ రజనీని పిలిచి అడిగారట. ఇందుకు ఆమె ససేమిరా అన్నారు. పోటీ చేస్తే ఎమ్మెల్యేగానే పోటీ చేస్తానని%ా% ఎంపీ స్థానం మాత్రం అస్సలు వద్దని తేల్చి చెప్పేసినట్లు సన్నిహిత వర్గాల సమాచారం. ఒకవేళ ఇంత చెప్పినా ఎంపీ స్థానానికే పోటీ చేయమంటే మాత్రం ఇక చేసేదేమీ లేక పార్టీకి రాజీనామా చేయాల్సి వస్తుందని కూడా హెచ్చరించినట్లు తెలుస్తోంది.



# బాణాలకు బలైపోవడానికి నేను అభిమన్యుని కాదు.. అర్జునుడిని

### - సీఎం జగన్

4

ఆంధ్ర ప్రగతి భీమిలి జనవరి 27:

"అన్న వదిలిన బాణం " షర్మిల పై ఏపీ సీఎం జగన్ రివర్స్ ఎటాక్ మొదలుపెట్టారు. తన చుట్టూ ప్రత్యర్థులు రాజకీయ పద్మవ్యూహం పన్నారని వెన్నుపోట్లు..ఎత్తులు పన్నుతున్నారని అయితే వారి వ్యూహం లో చిక్కి బాణాలకు బలై పోవడానికి తాను అభిమన్యుడిని కాదనీ అర్జునుడిని అంటూ సీఎం జగన్ భీమిలి సభ వేదిక గా తేల్చారు. నిజానికి ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన నాటి నుండి ఎక్స్ ప్రెస్ స్పీడ్ లో తన అన్న జగన్ ను టార్గెట్ చేసుకుంటూ వై ఎస్ షర్మిల దూసుకు పోతున్నారు. ఇచ్ఛాపురం మొదలుపెట్టి ఇడుపులపాయ వరకూ సాగే ఆమె యాత్ర లో ప్రధానంగా తన తండ్రి వైయస్సార్ అందించిన పాలన కొనసాగించడం లో అన్న జగన్ ఫెయిల్ అయ్యారంటూ తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

# జనసేనాని సైకిల్ దిగి కమలంతో కలిసి వెళ్లాలనుకుంటున్నారా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 27:

ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. ఈ సారి ఎన్నికల్లో టీడీపీ –జనసేన పొత్తుగా బరిలో నిలుస్తాయని ప్రకటించిన పార్టీ అధినేతలు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు.అయితే తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు నిర్వహించిన 'రా కదలి రా' కార్యక్రమంలో భాగంగా మండపేట అభ్యర్థిని ప్రకటించారు. ఈ క్రమంలో టీడీపీ అభ్యర్థుల ప్రకటనపై స్పందించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.. పొత్తు ధర్మాన్ని టీడీపీ విస్మరించిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రిపబ్లిక్ వేడుకలకు హాజరైన ఆయన ఒక్కసారిగా బాంబ్ పేల్చారనే చెప్పుకోవచ్చు.అయితే దీనిపై ప్యాకేజ్ లో ఏమైనా తేడా వచ్చిందా? లేదా పవన్ వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అసలు జనసేనాని వ్యాఖ్యల వెనుక ఉన్న ఆంతర్యం ఏంటనే దానిపై రాష్ట్ర రాజకీయాల్లో వాడీవేడీగా చర్చ జరుగుతుంది.

టీడీపీ పొత్తు ధర్మాన్ని పాటించలేదన్న పవన్ కల్యాణ్ తాను చాలా సహనంతో ఉన్నానని చెప్పుకొచ్చారు. అయితే చంద్రబాబు తరహాలోనే తనపై కూడా కొన్ని సందర్భాల్లో ఒత్తిడి ఉంటుందని ఝలక్ ఇచ్చారు.గత కొన్ని రోజులుగా టీడీపీ అనుసరిస్తున్న తీరుపై జనసేన పార్టీ శ్రేణులు కాస్త అసంతృప్తిగానే ఉంటున్నారు. టీడీపీ వల్ల జనసేనకు కలిసి వచ్చే అంశాలు కనిపించడం లేదని, జనసేన వలనే టీడీపీకి లాభం అని చెప్పుకుంటున్నారని తెలుస్తోంది.. మునిగిపోతున్న నావకు జీవం పోసినట్లుగా టీడీపీకి జనసేన పార్టీనే జీవం పోసిందని జన సైనికులు చెబుతూనే ఉన్నారు. అయితే ఈ విషయం తెలిసినా పవన్ మాత్రం వారి గొంతునొక్కి ముందుకు సాగారు.

అంతేకాదు టీడీపీతో పొత్తు నచ్చని వారు పార్టీని వీడి వెళ్లిపోవచ్చని తెలిపారు.ఆ సమయంలోనే జన సైనికులకు అసహనం వచ్చిందని చెప్పుకోవచ్చు. ఇన్నేళ్లుగా పార్టీ కోసం కష్టనష్టాలను ఎదుర్కొంటూ పని చేస్తున్న తమకు విలువ లేదని వాపోయారు కూడా. ఇప్పుడు పొత్తు పేరుతో టీడీపీ జెండాలను కూడా మోయడానికి, బ్యానర్లు కట్టడానికి ఉన్నామా అంటూ కొందరు తిరగబడ్డ సందర్భాలు ఉన్నాయి. అదేవిధంగా సంఖ్యాపరంగా పెద్ద సామాజిక వర్గంగా ఉన్న కాపులు కొందరు జనసేనకు దూరమయ్యారు.

ఇష్టం లేని వారు వేరే పార్టీకి వెళ్ళిపోయారు. మరి కొంతమంది సైలెంట్ అయిపోయారు. దీంతో జనసేనకు వచ్చిన హైప్ ఒక్కసారిగా తగ్గుతూ వచ్చింది. తరువాత నారా లోకేశ్ సీఎం పదవిపై చేసిన వ్యాఖ్యలు జనసైనికుల్లో మరింత నిరాశను పెంచాయనే చెప్పుకోవచ్చు. అప్పటికీ మౌనంగానే ఉన్న జనసేనాని తాజాగా టీడీపీ అభ్యర్థులను ప్రకటించడంతో నోరు తెరిచారు.తనకున్న ఒత్తిడి కారణంగానే తాను కూడా అభ్యర్థులను ప్రకటిస్తున్నట్లు పవన్ తెలిపారు. అంతేకాదు తనకు మొత్తం ఎన్ని స్థానాలు తీసుకోవాలో కూడా తెలుసన్నారు.

ఏమీ తెలియకుండా తాను రాజకీయాల్లోకి రాలేదని తేల్చి చెప్పారు. ఒంటరిగా పోటీ చేస్తే సీట్లు సాధిస్తాం కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేమన్న జనసేన అధినేత పవన్ ఈ కారణంగానే పొత్తు పెట్టుకున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతం ఆయన చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే జనసేనకు సరైన సీట్లు ఇవ్వని పక్షంలో ఒంటరిగా పోటీ చేద్దామని జనసేన క్యాడర్ పవన్ కు చెప్పిందంట. అలా కాకుండా బీజేపీతో కలిసి వెళ్తే తమ పరిస్థితి ఏంటనే విషయం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.దీనిపై జనసేనాని పవన్ మాట్లాడుతూ బీజేపీ తో కలిసి ప్రయాణం చేసినా నేతలకు, క్యాడర్ కు ఎటువంటి లోటు రానివ్వనని మాట ఇచ్చారట. అంతేకాదు అవసరం అయితే టీడీపీతో తెగదెంపులు చేసుకుని బీజేపీతో కలిసి పోటీ చేసే అవకాశం ఉందంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

ఈ క్రమంలోనే అభ్యర్థుల ప్రకటనపై పవన్ రియాక్షన్, ఆయన చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే సైకిల్ దిగి కమలంతో కలిసి వెళ్లాలనే భావిస్తున్నారా? అనిపిస్తుందని ఏపీ ప్రజలు అనుకుంటున్నారని తెలుస్తోంది. జనసేన అభ్యర్థుల ప్రకటనపై టీడీపీ ఎలా స్పందిస్తుంది? ఎన్నికల్లో పవన్ టీడీపీతోనే కలిసి వెళ్లారా? లేక టీడీపీ బై చెప్పి బీజేపీతో నడుస్తారా? అనేది తెలియాలంటే మరి కొంత సమయం వేచి చూడాల్సిందే. రాష్ట్రంలో ఓ వైపు ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండగా పార్టీల మధ్య తలెత్తుతున్న ఇటువంటి ఘటనల నేపథ్యంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.



# వైయస్సార్ నగర్‌లో అభివృద్ధి పరుగులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 27:

వైఎస్ఆర్ నగర్ లో అభివృద్ధి పరుగులు పెడుతుందని 38వ వార్డు కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ , వైకాపా వార్డు ఇంచార్జ్ టీవీ రమణ తెలిపారు. శనివారం తాజాగా మళ్లీ 1.50 కోట్లతో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా భూమిపూజ చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇన్చార్జి టీవీ రమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, చైర్ పర్సన్ మాబున్నీసా సహాయ సహకారాలు అందించడంతో వైయస్సార్ నగర్, నందమూరి నగర్ లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తమ కాలనీకి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ప్రజల సంక్షేమం కోసం తమ వద్దనున్న నిధులు ఎల్లప్పుడూ వైఎస్ఆర్ నగర్ అభివృద్ధి కోసం కేటాయించడం తమ కాలనీ ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. గతంలో కూడా ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 1.50 కొట్లతో డ్రైన్స్,1.30 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం, అంతేకాక





బుడగ జంగాల కాలనీలో 80 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇవికాక 12 కోట్లతో ఉర్దూ కాలేజీ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు. 1.30 కోట్లతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అంతకుముందు 50 లక్షల నిధులతో వైయస్సార్ నగర్, నందమూరి నగర్ లో గ్రావెల్ రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.నాడు నేడు పథకం ద్వారా కాలనీలోని యూపీ పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల, మునిసిపల్ పాఠశాలలను లక్షల రూపాయల నిధులను వెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిర్చి విద్యార్థులకు అందుబాటులోకి తేవడం జరిగింది అన్నారు. నంద్యాల మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్ నుంచి 30 లక్షల నిధులను మంజూరు చేయించి ఉర్దూ పాఠశాలను అభివృద్ధిలోకి తేవడం జరిగిందన్నారు. దీంతో ఎమ్మెల్యే , చైర్ పర్సన్ లకు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు . ఈ క్రమంలోనే ఎమ్మెల్యే, చైర్ పర్సన్ గా పనితీరు మెచ్చుకుని ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.



# అంగన్వాడి ల విజయోత్సవ సభ.

ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 27:

పాణ్యం మండలం ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో తమ న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని 42 రోజులుగా అనేక ఆందోళనలు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి తమ న్యాయమైన కోరికలను పరిష్కరించిన సందర్భంగా విజయోత్సవ సభ మండల కేంద్రమైన పాణ్యం లో స్థానిక మార్కెట్ యార్డు నందు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంగన్వాడీ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు నిర్మల గోస్పాడు మండలం అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు నిర్మలమ్మ నంద్యాల అర్బన్ ప్రాజెక్ట్ కార్యదర్శి సునీతమ్మ అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వెంకటమ్మ సిఐటియు మండల నాయకుడు కే భాస్కర్ పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొని విజయోత్స సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి సూర్య ప్రభావతి. శ్యామల అనసూయ .హైమావతి మండలంలోని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్లు విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్. పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ 554వ జయంతి వేడుకలు.

**-ఘన చరిత్ర కలిగిన పరిపాలన దక్షకుడు శ్రీకృష్ణదేవరాయలు.**

**- రైతులు, ప్రజల కోసం బావులు తవ్వించి, మొక్కలను నాటించిన శ్రీ కృష్ణదేవరాయలు-శెట్టి విజయకుమార్**

**- ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దాం....**

ఆళ్లగడ్డ, న్యూస్: ఘన చరిత్ర కలిగిన గొప్ప పరిపాలన దక్షకుడు శ్రీకృష్ణదేవరాయలు అని, ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించిన ప్రభువు అని బలిజ సంఘం నేత డాక్టర్ ఎం.వి ప్రసాద్, శెట్టి విజయ్ కుమార్, నల్లగట్ల బాలుడు, పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ కళాశాల సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నిదానాలు చేశారు.

ఈ సందర్భంగా శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ, నేడు శ్రీ కృష్ణదేవరాయలు జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. శ్రీ కృష్ణదేవరాయలు ప్రజలు, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. రైతులు, ప్రజల తాగునీరు, సాగునీటి అవసరాల కోసం బావులు తవ్వించాడన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటించి సకాలంలో వర్షాలు కురిసేలా, పచ్చదనం, మంచి గాలి వాతావరణం ఏర్పడేలా శ్రీ కృష్ణదేవరాయలు చేశారన్నారు. అప్పుడు ఆయన సేవలు, పరిపాలన పట్ల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు.

అనంతరం బలిజ సంఘం పెద్దలు నాయకులు తో సమావేశమయ్యారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. శెట్టి విజయ కుమార్, డాక్టర్ ప్రసాద్, నల్లగట్ల బాలుడు, స్వయంగా భోజనాలు వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

బలిజలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించే పార్టీలకే మద్దతు తెలుపుతాం.

వచ్చే అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల దృష్ట్యా బలిజలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించే పార్టీలకే తాము మద్దతు తెలుపుతామని శెట్టి విజయకుమార్ డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న బలిజలకు అసెంబ్లీ, ఎంపీ సీట్లను కేటాయిస్తే అభ్యర్థుల గెలుపు కోసం శ్రమిస్తామని, విజయం దిశగా ముందుకు వెళ్తామని చెప్పారు. నంద్యాల, ఆళ్లగడ్డ నుంచి రాజకీయంగా తమ సామాజిక వర్గం నుంచి ఎవరు పోటీలో నిచిచినా వారికి అండదండలు ఉంటాయన్నారు. బలిజల అభివృద్ధికి, హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడదామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బలిజ సంఘం పెద్దలు పోల గురుమూర్తి,గూడూరు సంజీవ రాయుడు, సిద్ది సత్యం, మరిపల్లె పాపిరెడ్డి, లాయర్ శ్రీనివాసులు, రాటాల నరసింహ, కొండపేట వెంకట




వీరయ్య,అంగం శివ రాయల్,గుత్తి నరసింహుడు అర్జీ గారి నరసింహుడు, సిసి రామదాసు, సిద్ధి నారాయణ, ఎస్ ఈశ్వరయ్య, పాంపల్లి మద్దిలేటి,బండి రామ చంద్రుడు, వక్యాల రామసుబ్బయ్య, వై.రంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు.



ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 27:

నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 128వ జయంతి వేడుకలు పాణ్యంలో ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాణ్యం బస్టాండులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పార్టీ వనము వెంకటాద్రి బత్తిని ప్రతాప్ లు మాట్లాడుతూ .ఈ సందర్భంగా బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈరోజు ఆ మహనీయుడికి వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తున్నామన్నారు. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మేరునగధీరుడిగా బాసిల్లారు నేతాజీ , తన అసమాన త్యాగాలతో ఆయన భావితరాలకు స్ఫూర్తి ఈ మహానుభావుడు లేకుంటే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదు...భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేసి, మరో ఛత్రపతిగా పేరొందిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి నేడన్నారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ రమేష్, శోభారాణి, %బాఖీ×% మండలంనాయకుడు రాజు ఉపేంద్ర సుమలత సుజాత తదితరులు పాల్గొన్నారు కళ్ళజోడు ధరించి చేతి కర్రతో శాంతి వచనాలు చెబితేనో, నెత్తిన టోపి ధరించి జేబులో గులాబీ పెట్టి పోరాడితే ఈ దేశానికి స్వేచ్ఛ రాలేదు..ఇది మా మాట కాదు నాటి బ్రిటిష్ ఇండియా ప్రధాని అట్లీ చెప్పిన మాట...!

అందరకీ పరాక్రమ దినోత్సవ శుభాకాంక్షలు

# రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలలో సీమ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

## - నంద్యాల సీమ నిజదర్శన దీక్షలో బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 27:

రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంలో ఆయా రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలలో తరతరాలుగా నష్టపోతున్న, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అంశాలను తమ మ్యానిఫెస్టోలలో చేర్చి ప్రాధాన్యతను ఇవ్వాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పిలుపునిచ్చారు.

శనివారం నంద్యాలలోని తాలూకా కార్యాలయం దగ్గర రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో లాయర్ భూమా కృష్ణారెడ్డి అధ్యక్ష్యతన రాయలసీమ నిజదర్శన దీక్ష జరిగింది.

ఈ సందర్భంగా బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ... శ్రీబాగ్ ఒప్పందం కాలం నుండి నేటి వరకు సీమ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని లేదా హైకోర్టు, కృష్ణా నది జలాలలో ప్రముఖ ప్రాధాన్యత, విద్యాసంస్థలు, శాసనసభ స్థానాలలో సమాన నిష్పత్తి తదితర అంశాల అమలుకు రాజకీయ పార్టీలు కట్టుబడి వుండాలని డిమాండ్ చేశారు. పన్నెండు సంవత్సరాల సాగునీటి ఉద్యమ ప్రస్థానంలో సిద్దేశ్వరం అలుగు శంఖుస్థాపన,

కృష్ణా నది యాజమాన్య బోర్డులో వెనుకబడిన ప్రాంతాల అనుమతించిన ప్రాజెక్టుల గుర్తింపు తదితర అనేజ ఉద్యమాలకు సీమ ప్రజా సంఘాల పక్షాన పోరాటాలు చేసామని అరెస్టులతో సీమ ఉద్యమం వెనుకడుగు వేయబోదని హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం కె ఆర్ ఎం బి కార్యలయాన్ని కర్నూలులో స్థాపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాయలసీమ వ్యాప్తంగా సీమ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అనేక రాయలసీమ అంశాలను చర్చించి కీలకమైన రాయలసీమ అంశాలపై నాలుగు రోజల్లో పూర్తి స్థాయి రాయలసీమ ప్రజా మ్యానిఫెస్టోను విడుదల చేసి ఆయా పార్టీల అధ్యక్షులకు ఇచ్చి రావాలని నిర్ణయించడమైనది.

ఫిబ్రవరి మొదటి వారంలో రాయలసీమ ప్రజా సంఘాల ఆద్వర్యంలో కర్నూలు, అనంతపురం, కడప, తిరుపతి కేంద్రాలలో రాయలసీమ దీక్షా కార్యక్రమం చేపట్టాలని తీర్మానించారు. సీమ సమస్యలపై ఈ ఎన్నికల సమయంలో ప్రజలలోకి తీసుకెళ్ళాలని నిర్ణయించారు. ఈ దీక్షా కార్యక్రమంలో బాలవుశేని కళాకారుల బృందం సీమ పాటలను గానం చేసి ఆకట్టుకున్నారు. ఈ నిజదర్శన దీక్షా కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాయలసీమ సాంస్కృతిక వేదిక కన్వీనర్ డాక్టర్ అప్పిరెడ్డి హరినాథరెడ్డి, జలసాధన సమితి నాయకులు చైతన్య గంగిరెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మణెమ్మ, కడప రైతు సేవా సమితి నాయకులు రమణ, అనంతపురం జిల్లా రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, రాయలసీమ విద్యావంతుల వేదిక భాస్కర్ రెడ్డి, ఆర్టిపిపి కార్మిక సంఘం నాయకులు సుబ్బారెడ్డి, కడప జిల్లా న్యాయవాద సంఘం నాయకులు నాగరాజు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కర్నూలు జిల్లా సాగునీటి సాధన సమితి కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆదోని అభివృద్ధి వేదిక అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి,

రైతు కూలీ సంఘం నాయకులు రాజశేఖర్, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆత్మకూరు రవీంద్రనాథ్, ప్రముఖ న్యాయవాది శంకరయ్య,మాజీ కౌన్సిలర్లు గౌస్, కృపాకర్, కొండారెడ్డి,

రైతు నాయకులు బాలీశ్వరరెడ్డి, బెక్కం రామసుబ్బారెడ్డి, ఆకుమల్ల రహీం, కె.సి.కెనాల్, తెలుగుగంగ, ఎస్ ఆర్ బీసీ ఆయకట్టు రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన ఎరుపు వర్ణము ఆక్టివిటీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 27:

నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల యందు శనివారము ఎరుపువర్ణం ఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు ఎరుపువర్ణం దుస్తులు ధరించి,ఎరుపువర్ణపు వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా ఎరుపు వర్ణ ఆక్టివిటీని జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ శ్రీ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ప్రిన్సిపల్, శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ ఎరుపు వర్ణం చారిత్రాత్మకంగా ధైర్యం, త్యాగం, ప్రమాదం లతో ముడిపడి ఉంటుంది. ఆనందాన్ని మరియు అదృష్టాన్ని సూచిస్తుంది ఆధునిక సర్వేల ప్రకారం ఈ ఎరుపువర్ణము వేడిని, కార్యాచరణను, అభిరుచిని, కోపం మరియు ప్రేమతో సంబంధం ఉన్నాయి అని తెలుస్తుంది ఇంత విశిష్టత కలిగిన ఎరుపువర్ణం రోజును జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మేడం గారు విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'ఫోర్ కోర్ట్స్ కాంప్లెక్స్'కు భూమిపూజ చేసిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.

**-డోన్ పట్టణంలో రూ.23.5 కోట్లతో ఏర్పాటవనున్న భవన నిర్మాణానికి పునాది రాయి.**

**-రూ.8.58 కోట్లతో ఆటోనగర్ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఆర్థిక మంత్రి.**

**-ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చొరవతో సాకారమవుతున్న కల.**

ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 27:
డోన్ పట్టణంలో 'ఫోర్ కోర్ట్స్ కాంప్లెక్స్'భవన నిర్మాణానికి సంబంధించిన భూమిపూజలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ భాగస్వామ్యమయ్యారు. డోన్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్, అడిషనల్ సివిల్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులతో పాటు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులను బహుళ అంతస్తులుగా నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండెకరాల విస్తీర్ణంలో రూ.23.5 కోట్లతో ఫోర్ కోర్ట్స్ నిర్మాణాల ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు.గత 20 ఏళ్లుగా డోన్ కు సబ్ కోర్టు మంజూరు చేయాలంటూ ..న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకోలు చేశారని మంత్రి ప్రస్తావించారు. ఎట్టకేలకు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో డోన్ కు రెవెన్యూ సబ్ డివిజన్ తో పాటు సబ్ కోర్టు మంజూరైందని స్పష్టం చేశారు. హైకోర్టు న్యాయమూర్తులు కె.సురేష్ రెడ్డి,కె.శ్రీనివాసరెడ్డి,హరినాథ్ నూనెపల్లి సమక్షంలో శనివారం నాడు జరిగిన భూమిపూజ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పాల్గొన్నారు. అనంతరం పునాది రాయి వేసిన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోర్టు కాంప్లెక్స్ నమూనాలను ఆర్థిక మంత్రి పరిశీలించారు. అంతకుముందు పునాదిరాయి



వేసిన తేదీ వివరాలకు సంబంధించిన గుర్తుగా జడ్జిలంతా కలిసి పైలాన్ ను ఆవిష్కరించారు. అనంతరం అందుకు చిహ్నంగా న్యాయమూర్తులు కపోతాలను ఆకాశం వైపు ఎగురవేశారు. రెండు దశాబ్ధాల కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ల చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డోన్ లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని జడ్జ్ లు, లాయర్లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రేగటి రాజశేఖర్ రెడ్డి, జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.
రూ.8.58 కోట్లతో ఆటోనగర్ ఏర్పాటుకు భూమి



పూజ చేసిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ డోన్ పట్టణంలోని జగదుర్తి వద్ద ఆటోనగర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. పారిశ్రామిక పార్కులో రూ.8.58 కోట్ల విలువైన మౌలిక సదుపాయలతో ఏర్పాటు చేయనున్న ఆటోనగర్ కు ఆయన భూమి పూజ నిర్వహించారు. 36.09 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఆటోనగర్ లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీరు వసతుల ఏర్పాటుకు పెద్దపీట వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే పారిశ్రామిక పార్కులో కొంత మేర టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు పాల్గొన్నారు.

# గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.

ఆంధ్ర ప్రగతి గూడూరు జనవరి 27:
సమస్త ప్రపంచం ధర్మం ఆధారంగానే నడుస్తున్నదని, ఆ ధర్మం లోపించినపుడు సమస్త దృశ్య ప్రపంచం నశించిపోతుందని, కావున ధర్మనిరతి ప్రతి వ్యక్తి స్వాభావిక లక్షణం కావాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి పిలుపునిచ్చారు.



తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి మాత - శ్రీ దుర్గా మల్లిఖార్జున స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో పరవశింప చేశాయి. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. కర్నూలుకు చెందిన భానోజీరావుచే మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తెలుగు శ్రీనివాసులు,ధర్మ ప్రచార మండలి సభ్యులు దమాం సురేశ్, డాక్టర్ దేవి దయానంద సింగ్, అర్చకులు మద్దిలేటి, తెలుగు పరశురాముడు, హనుమప్ప, ఎల్లకృష్ణ, తిప్పన్న, కొండలయ్య,భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన ప్రజానాయకుడు గోకుల్ కృష్ణారెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 27:
ప్రజా సేవకుడు గోకుల్ కృష్ణారెడ్డి గారు సత్యనారాయణ గారి సతీమణికి పక్షవాతంతో మంచానికి అంకితమైన విషయం తెలుసుకొని వారికి తినడానికి పళ్ళు మరియు కుటుంబ పోషణకు నిత్యవసర సరుకులు మెడిసిన్స్ కు ఆర్థిక సాయం అందించారు. ప్రజా సమస్యలు తీర్చడమే నా బాధ్యతగా



భావించి రాజకీయాలలోకి అడుగు పెట్టానని వారి సమస్యలు తీర్చడమే నా హక్కుగా భావించి మీ ముందుకు వస్తున్నానని గోకుల్ కృష్ణారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు సారా స్థావరాలు పైన పోలీసుల దాడి.

ఆంధ్ర ప్రగతి బ్రాహ్మణ కొట్టుకూరు జనవరి 27:
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీ రెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో బ్రాహ్మణకొట్కూరు ఎస్సై నాగార్జున వారి సిబ్బందితో సమాచారం మేరకు ఈ దినము ఉదయము 9 గంటలకు కోళ్ల బాపురం గ్రామమునకు దగ్గర్లో ఉన్న ఫారెస్ట్ కొనేటెమ్మపల్లే గుట్టలో కావేటి హరిబాబు 28 సంవత్సరాలు తండ్రి కావేటి స్వాములు కోళ్లబాపురం గ్రామం. నాటు సారాయిని తయారు చేస్తూ ఉండగా సిబ్బంది సహాయంతో వెళ్లి బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై నాగార్జున పట్టుకోవడం జరిగినది తయారు చేసే ప్రాంతంలో సుమారు 13 డ్రమ్ములు,10 మట్టి



కుండలు, 10 ప్లాస్టిక్ బింద లలో ఉన్న ఐడి మ్యానుఫ్యాక్చర్ సుమారు 2600 లీటర్లు బెల్లం ఊటను డెస్ట్రాయ్ చేయడమైనది. 30 లీటర్లు ఐడిని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించడం అయినది.నాటు సారా నిర్మూలనకు ఉన్నతాధికారుల ఆదేశాలతో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా నాటుసారా తయారి, రవాణా, అమ్మకం చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పలుమార్లు కేసులలో పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



# రోడ్డుప్రమాదంలో గాయపడిన కార్యకర్త.

**-పరామర్శించిన అభిరుచి మదు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 27:
నంద్యాల మండలం గుంతనాల గ్రామానికి చెందిన కార్యకర్త ఆనందరావు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పరామర్శించారు.కొద్దిరోజుల క్రితం ఆనందరావు మోటార్ బైక్ ఆక్షిడెంట్ లో గాయపడ్డ విషయం తెలుసుకున్న అభిరుచిమధు శనివారం గుత్తనాల గ్రామానికి వెళ్లి బైక్ యాక్సిడెంట్ లో గాయపడిన ఆనందరావును పరామర్శించారు. గ్రామపెద్దలను కలుసుకొని మాట్లాడారు.

# "గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి.





ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు జనవరి 27:
పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,ఓర్వకల్ మండలం:గుడుంబాయ్ తండాలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే శ్రీ.కాటసాని రాంభూపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో...గ్రామ సర్పంచ్,ఎంపిటిసి,ఎంపీపీ, జడ్పీటీసీ,ఇంకా పలువురు గ్రామ,మండలం మరియు నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు చేసిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు.

**-నాటు సారా, అక్రమ మద్యం నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్న నంద్యాల జిల్లా పోలీసులు.**

**-నాటు సారా నిషేధం పై వాటి వలన కలుగు నష్టాలపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు.**

**-పలుమార్లు కేసులలో పట్టుబడిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరిక.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 27:
నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి అడిషనల్ ఎస్పీ జీ. వెంకట రాముడు పర్యవేక్షణలో నంద్యాల జిల్లాలో నాటు సారా, అక్రమ మద్యం నిర్మూలనే లక్ష్యంగా విస్తృత తనిఖీలు, నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు చేస్తున్న పోలీస్ అధికారులు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు.ఈ సందర్భంగా బనగానపల్లి మండలంలోని గడ్డమేకలపల్లి గ్రామం ఊరిబయట నాటు సారా బట్టి నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి ఆధ్వర్యంలో మరియు వారి సిబ్బంది సహాయంతో నాటు సారా స్థావరంపై దాడి చేసి సుమారు 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడంతో పాటు 20 లీటర్ల నాటు సారాయిని మరియు మోటార్ సైకిల్ మరియు నాటు సారా నిర్వహిస్తున్న వ్యక్తిని గుర్తించడం జరిగింది.
ప్యాపిలి మండలం లోని అలేబాతాండ గ్రామం ఊరిబయట నాటు సారా బట్టి కలిగి ఉన్నారని సమాచారం మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి మరియు వారి సిబ్బంది సహాయంతో నాటు సారా స్థావరాలపై దాడి చేసి సుమారు 1,900 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. మరియు నాటుసారా తయారీకి పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను కనుగొనడం జరిగింది. నాటు సారా తయారు చేయడానికి బట్టి వద్ద ఉన్న డ్రమ్ములను మరియు ఇతర వస్తుసామాగ్రిని ధ్వంసం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మరియు జిల్లా పోలీస్ అధికారులు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు నాటు సారా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలు నాటు సారాకు అలవాటుపడి కుటుంబాలను తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని మరియు నాటు సారా తయారు చేయడం రవాణా చేయడం అమ్మడం నేరమని తెలియజేస్తూ నాటు సారా తాగడం వలన వచ్చే నష్టాలను వారికి వివరిస్తూ ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. అయినను కొంతమంది స్వలాభం కోసం అక్రమ ధనార్జన కోసం వాటిని తయారు చేస్తూ రవాణా చేస్తూ అమ్మకం చేస్తున్న వారిపై జిల్లా పోలీస్ అధికారులు విస్తృత తనిఖీల ద్వారా వారిని కనుగొని జైలుకు పంపించడం జరిగింది. పలుమార్లు కేసులలో ఉన్న వ్యక్తులపై ఇప్పటికే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించడం జరిగిందని ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి నాటు సారాకు దూరంగా ఉండాలని లేని





పక్షంలో పోలీసు వారు కఠిన చర్యలు తీసుకొని పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# బాణాలకు బలైపోవడానికి నేను అభిమన్యుని కాదు.. అర్జునుడిని



కేవలం విమర్శల వరకూ మాత్రమే కాదు గేట్లు కొట్టుకుపోయిన గుండ్లకమ్మ ప్రాజెక్టు, గంతలు పడ్డ గుంటూరు రోడ్లు వంటి వైసీపీ పాలనకు ఇబ్బంది కరంగా మారిన చోట్ల కు స్వయంగా వెళ్లి మరీ ప్రభుత్వాన్ని ఎండగడుతున్నారు. రెండు రోజుల నుండి ఏకంగా జగన్ ఎట్టి పరిస్థితుల్లోనూ వైఎస్సార్ వారసుడు కాదనీ.. వైఎస్సార్ సీపీ లో రాజశేఖర్ రెడ్డి లేనే లేడని వై అంటే వై వి సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే రామకృష్ణా రెడ్డి (సజ్జల) మాత్రమే అంటూ సంచలన కామెంట్స్ చేస్తున్నారు. తనను వైసీపీ నుండి భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని అయితే తాను పులి బిడ్డ ను అంటూ సవాల్ చేశారు.

షర్మిల పై కౌంటర్ విమర్శలు మొదలుపెట్టిన వైసీపీ మంత్రులు

తమ పాలన పై విమర్శలు చేసే టీడీపీ,, జనసేన లాంటి విపక్షాల పై తీవ్రంగా రియాక్ట్ అయ్యే వైసీపీ నాయకులు షర్మిల పై మాత్రం ఇంతవరకూ మాటలతో ఎటాక్ చెయ్యలేదు.స్వయానా తమ అధినేత చెల్లెలు కావడం తో ఆచి తూచి స్పందించే వారు .కానీ ఈ మధ్య వారు కూడా తమ డోసు పెంచారు. షర్మిలను చూస్తే జాలి వేస్తుందనీ..చంద్రబాబుకు మరో ప్యాకేజీ స్టార్ దొరికారనీ బొత్స, రోజా, కారుమూరి లాంటి మంత్రులు కామెంట్స్ చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ డోసు మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

స్వయంగా రంగం లోకి దిగిన అన్న జగన్

తనపై ఎన్ని విమర్శలు చేస్తున్నా షర్మిలపై డైరెక్ట్ గా ఎలాంటి కామెంట్స్ చెయ్యని జగన్ ఇప్పుడు తాను కూడా కౌంటర్ ఎటాక్ ప్రారంభించారు. తన ఎన్నికల శంఖారావ సభ " సిద్ధం" వేదిక గా భీమిలి నుండి తనపై అందరూ కలిసి పద్మ వ్యూహాలు పన్నుతున్నారని అయితే వారి "బాణాలకు" బలై పోవడానికి తాను అభిమన్యుడిని కాదనీ అర్జునుడిని అనీ అన్నారు. దీనిలో బాణం అనే మాట ఖచ్చితం గా వైయస్ షర్మిలను ఉద్దేశించి అన్నారని జనం లోకి బలంగా వెళ్తోంది. జగన్ జైల్లో ఉన్న సమయం లో ఆయనకు బదులుగా పాదయాత్ర చేసిన షర్మిల అప్పట్లో తాను "అన్న వదిలిన బాణాన్ని అంటూ చేసిన ప్రకటన ఎంత వైరల్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు దాన్నే ఇండైరెక్ట్ గా మెన్షన్ చేస్తూ విపక్షాలు వదిలిన "బాణాల"కు బలయ్యేది లేదని జగన్ అన్నారని పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ మొదలైంది. మరి దీనిపై షర్మిల ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి

# వైసీపీకి కొత్త అర్థం చెప్పిన షర్మిల.



ఆంధ్ర ప్రగతి ప్రకాశం జిల్లా జనవరి 27: ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి తనదైన శైలీలో అధికార వైపీపీ పార్టీపై, సోదరుడు సీఎం జగన్‌పై విమర్శలు కురిపించారు. సోదరుడు జగన్ వైసీపీ పార్టీకి షర్మిల కొత్త అర్థం చెప్పారు.శనివారం షర్మిల కాంగ్రెస్ నాయకులతో కలిసి గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ప్రాజెక్ట్ నిర్వహణ తీరును చూసి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ప్రారంభించిన గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను జగన్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని.. ప్రాజెక్ట్ నిర్వహణకు ఏడాదికి కోటి రూపాయలు కూడా కేటాయించడం లేదని నిప్పులు చెరిగారు. వైఎస్ ప్రారంభించిన ప్రాజెక్ట్‌ను పట్టించుకోని మీరా.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నిలబెట్టేవాళ్లని ప్రశ్నించారు.

వైఎస్సార్సీపీలో వైఎస్ఆర్ లేదని.. వైఎస్ఆర్ అంటే వైవీ సుబ్బారెడ్డి (%%), సాయిరెడ్డి (%ా%), రామకృష్ణారెడ్డి (%=%) అని షర్మిల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొత్త అర్థం చెప్పారు. వైఎస్సార్సీపీ పార్టీలో వైఎస్ లేదని.. ఇది జగన్ రెడ్డి పార్టీ, నియంత పార్టీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను ఆశయాలను గాలికి వదిలేసి.. బీజేపీకి బానిసైన పార్టీ అని తీవ్ర విమర్శలు చేశారు. వైఎస్ ప్రారంభించిన ఎన్నో ప్రాజెక్టలను అప్పటి చంద్రబాబు ప్రభుత్వం, ప్రస్తుత జగన్ సర్కార్ పట్టించుకోలేదని షర్మిల ఫైర్ అయ్యారు.

# కామారెడ్డిలో రోడ్డు విస్తరణ పనులు

## -సొంతింటిని కూల్చిన ఎమ్మెల్యే రమణారెడ్డి

కామారెడ్డి,జనవరి27(ఆర్ఎన్ఎ): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించి సంచలనంగా మారిన బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్రజా సేవలోనూ తన మార్కు చూపిస్తున్నారు. తన గొప్ప మనసు చాటుకున్నారు. నియోజవర్గంలో రోడ్డు విస్తరణ కోసం ఏకంగా తన సొంత ఇంటినే కూల్చేస్తున్నారు. దీంతో కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డిపై అంతటా ప్రశంసలు కురుస్తున్నాయి. కామారెడ్డిలో రోడ్డు ఇరుకుగా ఉండడంతో విస్తరించాలని అధికారులు నిర్ణయించారు. . అలాగే రెండు సినిమా థియేటర్లు కూడా ఉన్నాయి. కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రమణారెడ్డి సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కామారెడ్డి బరిలో నిలిచిన సీఎం అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిని ఓడించారు. బరిలో అగ్ర నేతలు ఉన్నప్పటికీ ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారం చేసిన రమణారెడ్డి చివరికి విజయాన్ని అందుకున్నారు. కాగా ఎన్నికల ప్రచారం సమయంలో తన సొంత డబ్బులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని రమణారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. నిజానికి రమణారెడ్డి గత కొన్నేళ్లుగా స్వచ్ఛంద సేవలో ప్రజలతో మమేకం అయ్యారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు పనులను చేపట్టారు. అందుకే ఆయనను కెసిఆర్, రేవంత్ రెడ్డిలు ఓడించలేక పోయింది.

# ఓయూ లేడీస్ హాస్టల్‌లో ఆగంతకుల దాడి

హైదరాబాద్,జనవరి27 : ఉస్మానియా వర్శిటీ లేడీస్ హాస్టల్ లోకి శుక్రవారం రాత్రి ఆగంతకులు ప్రవేశించారని విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనతో వర్శిటీ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఓయూ రిజిస్ట్రార్ వచ్చి నచ్చచెప్పినా విద్యార్థినులు వినలేదు. వీసీ వచ్చే వరకూ ధర్నా విరమించబోమని స్పష్టం చేశారు. అయితే, వర్శిటీని సందర్శించిన నార్త్ జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని విద్యార్థినులకు నచ్చచెప్పారు. వసతులు కల్పిస్తామని, భద్రతా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించి ఆందోళన విరమించారు. ఈ ఘటనతో ఒక్కసారిగా విద్యార్థినుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. హాస్టల్లో రక్షణ కరవైందని, సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని విద్యార్థినులు నిరసనకు దిగారు. వెంటనే అక్కడికి చేరుకున్న ప్రిన్సిపాల్ స్టూడెంట్స్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయినా విద్యార్థినులు వినలేదు. హాస్టల్లో ఆగంతకులు చొరబడటంపై తమకు రక్షణ లేదంటూ భారీగా రోడ్డుపైకి వచ్చి ఆందోళనకు దిగారు. సీసీ టీవీలు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వీసీ వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో వర్శిటీ ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థినులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. చివరకు డీసీపీ హామీతో విద్యార్థులు శాంతించి.. ఆందోళన విరమించారు.

# కొత్త జిల్లాలతో తీరని సమస్యలు

ఆదిలాబాద్,జనవరి27 :

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల ప్రజలు నేటికీ రహదారి సౌకర్యానికి నోచుకోవడం లేదు. మంచినీటి కోసం గిరిజన గ్రామాలు అల్లాడుతున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల సమస్యలు దూరం కాలేదు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించే ముందు ప్రజల అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాను ఏర్పాటు చేసినా సమస్యలను మాత్రం పరిష్కరించలేకపోయింది. నేటికీ అనేక గ్రామాలకు కాలిబాటలు కూడా లేవు. దీంతో ఇతర గ్రామాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా, పంటలను విక్రయిద్దామన్నా కొండలను ఎక్కి దిగాల్సి వస్తుంది. రహదారి, తాగునీరు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్తగా ఏర్పడ్డ ఈ జిల్లాలో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని స్థానిక గిరిజన సంఘాలు కోరుతున్నాయి. అనేక గిరిజన గ్రామాల్లో నేటికీ విద్యుత్ సౌక్యం లేకుండా పోయింది. ఇలాంటి గ్రామాల్లో అభివృద్ధి మాటెలా ఉన్నా అక్కడికి చేరుకోవడానికి దారులు కూడా లేవు. గిరి ప్లలెలకు రహదారి, విద్యుత్తు సౌకర్యం కల్పించ డానికి కృషి చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు.

ఆయా గూడాల్లోని గ్రామాల్లో నేటికీ బోరు మాత్రమే ప్రజల నీటి అవసరాలను తీరుస్తోంది. అనేక గ్రామాల్లో ఇప్పటికీ చెలిమెలు, వాగు నీటితోనే గొంతు తడుపుకొంటున్నారు. గిరిజనుల గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరవయ్యాయి. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంతో పలుచోట్ల గ్రామీణులు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. దట్టమైన అడవుల్లో, మొనదేలిన రాళ్ల మధ్య నడుస్తూ బతుకుపోరాటం చేస్తున్నారు. చినుకు పడితే కాలు తీసి ముందుకు వేయలేని విధంగా బురద దారులు, వంతెనలు లేని అనేక గ్రామాల ప్రజలు వర్షాకాలం బాహ్య ప్రపంచానికి దూరం అవుతున్నారు. విద్యుత్ వెలుగులు, తాగు నీరు, రహదారులు వంటి సదుపా యాలు కొరవడిన గ్రామాల్లో ప్రజలు అవస్థలుపడటం పరిపాటిగా మారింది. ఓటర్లుగానే తప్పితే మనుష లుగా తమను నాయకులు గుర్తించడం లేదంటూ గిరిజనులు వాపోతున్నారు. కొండకొనలతో సహజీవనం చేస్తూ, మౌలిక సదుపాయాలు కొరవడి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న పల్లెలపై నేతలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గ్రామాలు ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ విద్యుత్తు వెలుగులకు నోచుకో లేదు.

# ఎంపిల పోరాటానికి ఇదే చివరి అవకాశం !

శుక్రవారం 27-1-2024

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి జరుగబోతున్నాయి. ఇంతకాలం విభజన సమస్యల మిన్నకున్న తెలుగు ఎంపిలు ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదు. ఖచ్చితంగా కేంద్రాన్ని నిలదీయాల్సిందే. అవసరమైతే ఉమ్మడిగా ముందుకు కదలాలి. పార్టీలకు అతీతంగా ఎంపీలంతా ఏకం కావాలి. సోమవారం నుంచి సమావేశాలు జరుగబోతున్న తరుణంలో తెలుగు రాష్ట్రాల ఎంపిలు తమ రాష్ట్రాల సమస్యలపై గళం విప్పాల్సి ఉంది.విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులు కుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫల మయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే కాలం గడుపుతున్నారు. కనీసం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అయినా దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్టాలి. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి.ఇంతకాల ఏదో ఒక విధంగా తప్పించుకుంటున్న తీరు ఇప్పుడు ఇక చెల్లబోదు. ఎన్నికల సీజన్‌లో ప్రజల ముందుకు వెళ్లబోతున్న తరుణంలో పార్లమెంటులో సమస్యలను చర్చించాల్సిన అవసరం ఉంది. ఇంతకాలం మొహం చాటేసినా చెల్లింది. ఇక చెల్లదన్న విషయం పాలక, విపక్ష పార్టీలు గుర్తించాలి. బిజెపి కూడా ఇంకెంతోకాలం మభ్యపుచ్చే మాటలతో ప్రజలను మోసగించలేదు. రాష్ట్ర విభజన పక్రియపై కాంగ్రెస్‌ను విమర్శిస్తూ వచ్చిన మోడీ..సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ పరువు తీయాలన్న లక్ష్యాన్ని ఎంచుకున్నరే తప్ప తెలుగు రాష్ట్రాల సమస్య లు మాత్రం పరిష్కారం కావడం లేదు. రాష్ట్ర విభజనను కాంగ్రెస్ ప్రజాస్వామిక పద్దతిలో చేయలేదన్న భావన ఉంటే.. సమస్యలను ఏ విధంగా పరిష్కరించారో..చెప్పుకునేందుకు మోడీకి, బిజెపికి కూడా ఏమీ లేదు. ఎందుకంటే ఎపికి ఒక్కటంటే ఒక్క ప్రయోజనం కూడా చేకూరలేదు. చర్చకు తావులేకుండా అహం కారంతో నాటి కాంగ్రెస్ వ్యవహరించిందని మోదీ వాదనగా ఉంది. విశాఖ ఉక్కు, బయ్యారం ఉక్కు, కడప ఉక్కులపై నిర్మోహమాటంగా తేల్చాలి. కృష్ణా జలాలలపైనా పంచాయితీ తేల్చాలి. గత తొమ్మిదన్నరేళ్లుగా అనేక సమస్యలు ఉన్నా వాటిని చర్చించడం లేదు. విభజన పక్రియ ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పుట్టించింది. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఇప్పటికీ నష్టం చేస్తున్నదని..ఎపి ప్రజలు వాపోతున్నదీ కూడా నిజమే. సానుభూతికన్నా సమస్యల పరిష్కారం ముఖ్యమన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. విభజన తరవాత ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు మానసికంగా స్థిరపడి పోయారు. ఎవరికి వారు బతుకుతున్నారు. ఈ స్థితిలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేలా కాకుండా ప్రధాని మోడీ సమస్యలను పరిష్కరించే పెద్దరికం తీసుకోవాలి. ఏ పనిచేసినా అది ఈ దేశ భవిష్యత్ కోసమే అని గుర్తించాలి. కేంద్రం విభజన హామీలను నెరవేర్చడం లేదన్న ఆగ్రహంతో ఉన్న ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. బిఆర్ఎస్ ఎంపిలు గళం విప్పుతారని పార్లమెంటరీ సమావేశంలో కెసిఆర్ తెలిపారు. ఎపిలో అధికార వైసిపి పట్టించుకోక పోయినా విపక్షాలు సమస్యలపై నిలదీస్తున్నారు.మోడీ తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మోడీపై విమర్శల దాడికి పూనుకున్నాయి. తిరుపతి పుణ్యక్షేత్రంలో మోదీ ఎన్నికల ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని ప్రమాణం చేసినా నెరవేర్చ లేదు. సరికాదా రకరకాల విన్యాసాలు చేశారు. కడప ఉక్కు సంగతి పక్కన పెడితే ఉన్న విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మడానికి సిద్దం అయ్యారు. ఇది నిజంగానే ప్రజలకు ఆగ్రహం తెప్పించే విషయం. ఉద్యమం ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టడం ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బకొట్టడమే. అమరావతి ఉద్యమం సాగుతున్న వేళ వారికి కనీస స్వాంతన చేకూర్చే ప్రయత్నం చేయలేదు. ఆదానీ,అంబానీ లాంటి వారికి మాత్రమే మోదీ అండగా ఉంటున్నారన్న భావన ప్రజల్లో బాగా బలపడిపోయింది. పేదలను నిరుపేద లుగా మార్చేస్తున్నారన్న విమర్శలకు మీడియా ద్వారా బాగా ప్రాచుర్యం వస్తోంది. పలు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెట్టడం, వాటిని సక్రమంగా నిర్వహించలేక చేతులెత్తేయడం..నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వారిని దేశం దాటించడం వంటి వాటిపైనా ప్రజలకు అనుమానాలు ఉన్నాయి. ఇవన్నీ మోడీ నేతృత్వంలో జరిగినవే అన్న భావనా ఉంది. అయితే అనేక బిల్లులను మోడీ కూడా అలాగే చేశారు. పెరుగు తన్న నిత్యావసర ధరలు, పెట్రలో ధరలు, గ్యాస్ ధరలు, ఇంటి నిర్మాణ ధరలు.. జిఎస్టీ వాతలు వంటి వాటి ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నాయో అనుభవిస్తున్న ప్రజలకు మాత్రమే తెలుసు. పార్లమెంట్ సమావేశాల్లో వాటిగురించి ప్రస్తావించకుండా ఉండేందుకు బిజెపి ముఖ్యంగా మోడీ ఎన్నో ఎత్తుగడలు వేస్తున్నారన్న భావన ప్రజల్లో ప్రబలుతోంది. నిజానికి మోడీ వచ్చాక ఓ బృహత్తర భారతం ఆవిష్కృతం అవుతుందని అంతా భావించారు. ప్రధానంగా సామాన్యులు చాలా ఆశ పడ్డారు. కానీ జరిగింది అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడుతున్నా.. మోడీ ఏనాడూ దానిపై చర్చించడంలేదు. పోరాటాలు చేస్తే తప్ప మోడీ దిగిరాడని ఉమ్మడి ఎపి ఎంపిలు కూడా గుర్తించాలి. తమ స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి. రాష్ట్ర బిజెపి నేతలు కూడా విమర్శలు, ఎదురుదాడి విధానాలు, అధికారమే లక్ష్యంగా పనిచేసే పద్దతిని వీడాలి. విభజన సమస్యలపై పార్టీలో అంతర్గతంగా చర్చజరగడం లేదు. అయినా ఈ దేశాన్ని ఉద్ధరించే మహానుభావుడన్న రీతిలో మోడీని సోషల్ మీడియా వేదికగా పొగడ్తలతో ముంచెత్తే ప్రచారంలో బిజెపి నేతలు పోటీపడుతున్నారు. దేశంలో అనేక భయాలు వెన్నాడుతున్నా వాటిని సవరించి ఆదుకుంటా మన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు మోడీ ప్రభుత్వం భరోసాగా లేదన్న విషయం అర్థం అవుతోంది. ఎన్నికలకు వెళుతున్న వేళ ఇవే చివరి పార్లమెంట్ సమావేశాలు కావడంతో ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదు. సమస్యలను ప్రస్తావించి చర్చించేందుకు ఎంపీలంతా కట్టుబడి పనిచేయడం ముఖ్యం.

# త్వరలోనే కేబినేట్ విస్తరణ

## కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్ - మంత్రివర్గంలోకి కోదండరామ్ చేరిక ఖాయం

హైదరాబాద్,జనవరి27( ):

నాలుగు ఎమ్మెల్సీల ఎన్ఇనక ముగియడంతో ఇప్పుడు కేబినేట్ విస్తరణపై సర్వత్రా చర్చ మొదలయ్యింది. గవర్నర్ కోటాలో ఇద్దరు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు ఎన్నికలయ్యారు. దీనికితోడు కొన్ని మంత్రి పదవులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో ఈ నలుగురిలో ఇద్దరు మంత్రి పదవులకు అర్హులన్న విషయం చర్చ సాగుతోంది. ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారుడు కోదండరామ్ ను తోణం కేబినేట్‌లోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఖాళీగా ఉన్న విద్యాశాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉంది. ఈ క్రమంలో తెలంగాణ నూతన విద్యా శాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాం నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయనకు రేవంత్ సర్కార్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. ఈ క్రమంలో త్వరలోనే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఈ పదవి అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనిపై కొద్ది రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి మంత్రి పదవులు కేటాయించాలనే దానిపైనా సీఎం సూచనల మేరకు కాంగ్రెస్ పెద్దలు దృష్టి సారించినట్లు సమాచారం. ప్రభుత్వ సిఫార్సుల మేరకు ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం , అమరుల్లా ఖాన్ ల నియామకానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. ఈ ఎమ్మెల్సీల కోసం అంతకు ముందు పలువురి పేర్లు పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీ, అలీ మస్కతి, జాఫర్ జావీద్, పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారు పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ రేసు నుంచి వైదొలిగారు. త్వరలోనే 54 కార్పొరేషన్లకు ఛైర్మన్లు నియమించనుంది తెలంగాణ ప్రభుత్వం. పార్లమెంట్ ఎన్నికల నాటికి నామినేటేడ్ పదవుల భర్తీతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక వర్గాలను, సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రొఫెసర్ కోదండరాం ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణ వచ్చాక తెలంగాణ జన సమితిని స్థాపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. దీంతో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ గా నియమిస్తారని వార్తలు వచ్చినప్పటికీ...మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ఛైర్మన్ గా ఎంపిక చేసింది. కోదండరాంను మంత్రిని చేసి విద్యాశాఖను అప్పగిస్తే ప్రొఫెసర్ గా ఆయన అనుభవం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. మొత్తంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కోదండరామ్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.